పేదల గుండెల్లో వైఎస్సార్

● మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: సంక్షేమ పథకాలతో వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు సంక్షేమ పథకాల సృష్టికర్త డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. తండ్రి బాటలో ఆయన కొడుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలు ప్రవేశపెట్టి తండ్రికి తగ్గ తనయుడుగా గుర్తింపు పొందాడన్నారు. తొలుత సింగరాయకొండ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

➤ మూలగుంటపాడులోని ఐటీఐ కాలేజీ సెంటర్, కందుకూరు రోడ్డు సెంటర్, బాలయోగినగర్ జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. యన్నాబత్తిన చిన్నా, చొప్పర వెంకన్న, రాపూరి ప్రభావతి, పఠాన్ రియాజ్, కె నరేంద్రరెడ్డి, షేక్ మహమ్మద్ బాషా, సుదర్శి వెంకట్రావు, షేక్ సుల్తాన్, చుక్కా కిరణ్‌కుమార్, యనమల మాధవి, గాదంశెట్టి గుప్తా, షేక్ నౌషాద్, కోమిట్ల వెంకారెడ్డి, గొల్లపోతు గోవర్ధన్, షేక్ పటేల్, షేక్ కరీం, షేక్ అల్లాభక్షు, షేక్ అల్లా, సోమిశెట్టి సురేష్, పెరికాల సునీల్, సయ్యద్ ఆబిద్ ఆలీ, కె రవి, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, చిడిపోతు కృష్ణారెడ్డి, చామల ఉదయ శంకరరెడ్డి, కె హనుమంతరావు, నూకసాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పొన్నలూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్

➤ జరుగుమల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్ సెంటర్లో దగ్గుమాటి బూసిరెడ్డి ఆధ్వర్యంలో, బస్టాండ్ సెంటర్లో దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని నివాళులర్పించారు. చింతలపాలెం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పండ్లు పంపిణీ చేశారు. తానికొండ రామచంద్రరావు, బత్తిన మనోహర్, దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, దగ్గుమాటి వెంకట నరసారెడ్డి, పుట్టా అంజిరెడ్డి, నాగినేని భాస్కర్, దగ్గుబాటి శంకరరెడ్డి, మువ్వా శ్రీను, కాకి జయపాల్, హనుమారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించారు. పొన్నలూరు, కె.అగ్రహారం, చెరుకూరు, పైరెడ్డిపాలెం, చౌటపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సురేష్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల మహిళా అధ్యక్షురాలు గుత్తికొండ కళ్యాణి, మండల ఉపాధ్యక్షుడు కాటా మల్లికార్జున, గడ్డం మాల్యాద్రి, పిల్లి తిరుపతిరెడ్డి, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, మన్నెం చిన్న వెంకటేశ్వర్లు, కాటా మాధవరావు, కనపర్తి గోవిందమ్మ, ఎస్‌కే మస్తాన్‌వలి, గొడపేరు విజయకుమార్, పచ్చవ వంశీకృష్ణ, జ్యేష్ఠ వేణు తదితరులు పాల్గొన్నారు.



సింగరాయకొండ బాలయోగినగర్ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సురేష్

కొండపి: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. తొలుత స్థానిక తహసీల్దార్ కార్యాలయం, సచివాలయం ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు మాజీ సర్పంచ్ రావెళ్ల వెంకయ్య, అరికట్ల వెంకటేశ్వర్లు విగ్రహాలకు నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ కోటరాజు, గొట్టిపాటి మురళి, వీర వసంతరావు, శ్రీనివాసరెడ్డి, మోపర్తి నారాయణ, హరి నారాయణ, వెంకటేశ్వరరెడ్డి, వస్నూరు, కోర్నేలు, సుబ్బయ్య, సుబ్బు, రామయ్య, శ్రీను, చిన్నబ్బి, నజీర్, వెంకటేశ్వర్లు, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కె.ఉప్పలపాడులో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించి అన్నదానం ఏర్పాటు చేశారు. నెన్నూరుపాడులో సర్పంచ్ మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించి పండ్లు పంపిణీ చేశారు. స్థానిక ఎస్సీ కాలనీలో వైస్ ఎంపీపీ వేముల ప్రసాద్ ఆధ్వర్యంలో, బ్రహ్మయ్య ముసలయ్య ఆధ్వర్యంలో 30 అడుగుల వైఎస్సార్ భారీ కటౌట్‌కు క్షీరాభిషేకం చేశారు. పెదకండ్లగుంటలో ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ గర్నెపూడి రమేష్, ఎస్సీ సెల్ నాయకుడు నల్లకుమాల్యాద్రి ఆధ్వర్యంలో, పెట్లూరులో చిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో, నేతివారిపాలెంలో దివి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, కట్టావారిపాలెంలో బొక్కిసం సుబ్బారావు ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. పెట్లూరు పంచాయతీ కోయవారిపాలెంలో సుబ్బారావు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. పెద్దకండ్లగుంటలో సర్పంచ్ భువనగిరి సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.



మర్రిపూడిలో నివాళులర్పిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్



టంగుటూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ మండల అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు ఆధ్వర్యంలో స్థానిక బొమ్మల సెంటర్‌లో, మర్లపాడు గ్రామంలో వైఎస్సార్ విగ్రహాలకు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయవరం, సూరారెడ్డిపాలెం, అనంతవరం పంచాయతీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. కొణిజేడులో మాజీ ఎంపీటీసీ ఈదా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి అన్నదానం చేశారు. కొమ్ము సురేంద్ర, దేవరపల్లి వరుణ్, పుట్టా వెంకట్రావు, తన్నీరు వీరనారాయణ, ప్రభుదాసు, బుర్రా అంకరాజు పాల్గొన్నారు.

మర్రిపూడి: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పార్టీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నివాళులర్పించారు. వైఎస్సార్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి వారి జీవితాల్లో మార్పు తీసుకువచ్చారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇనుకొల్లు సుబ్బారెడ్డి, మాకినేని వెంకట్రావు, బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, బి.నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, గురిజాల రమేష్, కె.ఇజ్రాయిల్, పి.వెంకటేశ్వర్లు, ఇనుకొల్లు మాదిరెడ్డి, వి.మల్లికార్జునరెడ్డి, ఆలికేపల్లి కోటేశ్వరరావు, జి.వీరాచారులు, టి.తిరుపతయ్య, ఓ రవి, ఓ గోపి, రమేష్ పాల్గొన్నారు.



కొండపిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాకా పిచ్చిరెడ్డి, నేతలు



జరుగుమల్లి పోలీస్‌స్టేషన్ సెంటర్లో నివాళులర్పిస్తున్న డాక్టర్ సురేష్



పీసీపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



పామూరులో వైఎస్సార్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



సీఎస్‌పురంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

కనిగిరిరూరల్:

సంక్షేమ పథకాలతో తెలుగు ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించారు. పట్టణంలోని చెక్ పోస్టు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి, గార్లపేట రోడ్డు, చింతలపాలెంలో, కొత్తూరులోని, మాచవరం వైఎస్సార్ విగ్రహాలకు దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక చెక్ పోస్టు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా తండ్రికి తగ్గ తనయుడిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు మరెన్నో సంక్షేమ ఫలాలు అందించారన్నారు. 2029లో రాష్ట్రంలో తిరిగి వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమని, కనిగిరిలో వైఎస్సార్ సీపీ జెండా మళ్లీ ఎగురవేస్తామన్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), చైర్మన్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు సీహెచ్ సాల్మన్, వైఎం సరితారెడ్డి, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని సుజాత, ఎం నాగమణి, సూరసాని మోహన్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, ఆవుల భాస్కర్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, రాచపుడి మాణిక్యరావు, సిరుప గోవర్ధన్‌రెడ్డి, సీహెచ్ కిషోర్, డాక్టర్ ఎస్‌కే రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, ఎస్‌కే రహీం, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, తూము వెంకట కృష్ణారెడ్డి, శ్రీహరిరెడ్డి, చింతం శ్రీను, రామనబోయిన శ్రీను, సయ్యద్ రిజ్వాన ఖాలక్, ఎస్‌కే షఫీ జాస్మిన్, పోతిరెడ్డి రాజారెడ్డి, దేవకి రాజీవ్, ఎర్రబల్లి దేవరాజ్, నక్కా రామకృష్ణా, గూడూరి లింకన్, పలుకూరి భాస్కర్, బచ్చు వెంగళరావు గుప్తా, పాపసాని కృష్ణారెడ్డి, కృష్ణారావు, మీరావలి, గాలి నాగేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పామూరు: జనం మదినిండా మహానేత వైఎస్సార్ ఉన్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. మండలంలోని పామూరు, వగ్గంపల్లె, రావిగుంటపల్లె, దూబగుంట్ల, ఇనిమెర్ల, లక్ష్మీనరసాపురం, మోపాడు, బొట్లగూడూరు, అయ్యవారిపల్లె, కంబాలదిన్నె, రేగుచెట్లపల్లి, పలు గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ కార్యాలయంతో పాటు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, వైస్ ఎంపీపీ జి.ఏ సురత్నం, కో ఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్‌లు, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, జె.గోవిందయ్య, షేక్.గయాజ్, ఇర్రి కృష్ణారెడ్డి, ఎలికా అచ్చయ్య, చల్లా సుబ్బారావు, పాలేటి ప్రేమ్, సూరిపోగు మాల్యాద్రి, పి.ఆదినారాయణ, సీహెచ్.బాలిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



కనిగిరిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ, ఇతర నేతలు

హనుమంతునిపాడు: మహానేత వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, యూత్ సంఘ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వేములపాడు, మహ్మదాపురం, లింగంగుంట్ల, గాయంవారిపల్లి, హాజీపురం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మద్ది తిరుతయ్య, సర్పంచ్ కత్తిరాజారావు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర నేతలు పాల్గొన్నారు.

వెలిగండ్ల(కనిగిరిరూరల్): సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వై భారతీ నాగూర్ యాదవ్, కుప్పన బోయిన వెంకట రామయ్య, పొల్లా సుబ్రహ్మణ్యం, తాతపుడి నాని, మారం వెంకటేశ్వర రెడ్డి, గంజీ రవీంద్రారెడ్డి, బొబ్బా వెంకటరెడ్డి, టి.శివ రామిరెడ్డి, దాదాని సోమయ్య, మండాది కృష్ణారెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మహానేత వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో నివాళి అర్పించారు. మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నేత దివంగత వైఎస్సార్ అన్నారు. కోవిలంపాడులో పార్టీ మైనారిటీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు షేక్. బజాజ్‌బుజ్జి, పార్టీ గోను చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో, బెంగుళూరులోని హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్ సమర్ధనం ట్రస్ట్‌లో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల భారతీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో, హైదరాబాదులో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో, చెన్నైలో పులి రామచంద్రారెడ్డి, పులి మాల్యాద్రిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ట్రస్ట్‌లోని అనాథపిల్లలు, వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, ఎంపీటీసీ పెద్దన్న మిరియం వెంకటేశ్వర్లు, కోఆప్షన్ మహబాబు, యం.అటీలయ్య, అంబాల శేఖర్‌రెడ్డి, దుద్దుకూరి శ్రీను, సంగిశెట్టి వాసు, డాక్టర్ గౌస్, బోయల రమణారెడ్డి, బాబూరావు, గుడపారెడ్డి రమణారెడ్డి, పి.నాగిరెడ్డి, బి.వెంకటరామిరెడ్డి, కృష్ణప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నేరేడుపల్లి, పెదయిర్లపాడు, గుంటుపల్లి, పిల్లివారిపల్లి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఓకే రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరాం రెడ్డి, చీమల బ్రహ్మారెడ్డి, ఎర్రం రెడ్డి మోహన్‌రెడ్డి, పాత పాత కొట్టు పిచ్చిరెడ్డి, రేగుల బాలయ్య, నరాల కొండారెడ్డి, ఐటీ వింగ్ లింగాలది నరసింహారెడ్డి, ఎంపీటీసీ మూల నారాయణరెడ్డి, సర్పంచ్ నల్ల రంగుల శ్రీనివాస్ యాదవ్, నజీర్ బాషా, వీరన్న చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.



వెలిగండ్లలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న నేతలు



హెచ్‌ఎంపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

క్లుప్తంగా

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

పొన్నలూరు: ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై అనూక్ హెచ్చరించారు. ఎరువుల దుకాణాల్లో మంగళవారం వ్యవసాయ అధికారులతో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. డీలర్లు ఎరువులను రైతులకు అధిక ధరలకు విక్రయించరాదన్నారు. అధిక ధరలకు విక్రయిస్తూ పట్టుబడితే చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ అధికారి రాము, సిబ్బంది ఉన్నారు.

వినాయక నిమజ్జనంలో పోలీసులు ఓవరాక్షన్

పీసీపల్లి: వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీసుల వ్యవహార శైలిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని వెంగళాపురం, పెదయిర్లపాడు, మురుగమ్మి గ్రామాల్లో మంగళవారం నిమజ్జన వేడుకలు నిర్వహించారు. అయితే పోలీసులు డీజే పెట్టొద్దని, డ్యాన్సులు చేయవద్దంటూ ఆంక్షలు విధిస్తూ భక్తులను అడ్డుకున్నారు. దీంతో మంగళవారం పీసీపల్లికి వచ్చిన ఎమ్మెల్యేలను గ్రామస్తులు ప్రశ్నించారు. వినాయక నిమజ్జన వేడుకల్లో కావాలనే పోలీసులు ఇబ్బందులు గురిచేస్తున్నారని మండిపడ్డారు.

దుస్తులు, పరీక్ష మెటీరియల్ అందజేత

పామూరు: స్థానిక జీహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు దుస్తులు, పరీక్షా మెటీరియల్, పాదరక్షలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు గరికపాటి కరుణకమారి, కోటిరెడ్డి వీటిని విద్యార్థులకు అందజేశారు.

హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయండి



రేగుచట్లపల్లెలో క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న దద్దాల, నేతలు

సీఎస్‌పురం(పామూరు): మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను బురిడీ కొట్టించిన సీఎం చంద్రబాబును, కూటమి నాయకులను ప్రజలు నిలదీయాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని రేగుచెట్లపల్లెలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ, రీకాల్ బాబూస్ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలను చేస్తున్న మోసంపై వివరిస్తూ మండల, స్థానిక నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రచార పత్రాలను, క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, తవ్వా విద్యాసాగర్‌రెడ్డి, శీలం నారాయణరెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, శ్రీరామ శ్రీనివాసులు, షేక్.నాయబ్‌రసూల్, మిత్తికాల బాలకృష్ణ, అంబవరపు మోహన్‌రెడ్డి, పోలు మోహన్‌రెడ్డి, జిల్లెళ్ల తిరుపతిరెడ్డి, ధనలక్ష్మి, బోయళ్ల మాధవరెడ్డి, అమ్ములూరి దానమయ్య, జి.నారాయణరెడ్డి, ఎలికా అచ్చయ్య, తవ్వా మాలకొండారెడ్డి, ఎ.శేషారెడ్డి, గాజులపల్లి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోసానికి బ్రాండ్ అంబాసిడర్ బాబు

కొండపి: మోసానికి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామంలో చింతల ఎక్స్‌పోర్ట్ అధినేత చింతల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి అటకెక్కిందన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి నేతలను ప్రజలు నిలదీయాలన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఏటా జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇలా ఏ పక్క పథకం అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వం పాలనపై విసిగి చెంది ఉన్నారన్నారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ అన్నదానం చేశారు. మాజీ సర్పంచ్ చింతల సుబ్బారావు, వెంకటేశ్వర్లు, సుధాకర్, హరి, రామయ్య, సుబ్బు, సుబ్బారావు, నజీర్, వినోద్ పాల్గొన్నారు.



గోగినేనివారిపాలెంలో క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

కౌలు రైతులు కార్డులు పొందాలి

పొన్నలూరు: గ్రామాల్లోని కౌలు రైతులు తమ అర్హత పత్రాలను రెవెన్యూ అధికారులకు సమర్పించి కౌలు రైతు కార్డు పొందాలని ఏఓ రాము పేర్కొన్నారు. మండలంలోని ముప్పాళ్ల, శింగరబొట్లపాలెం గ్రామాల్లో మంగళవారం రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ సహాయకులు రాజేష్‌కుమార్‌రెడ్డి, శ్రీదేవి, చంద్రిక, రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై దృష్టి సారించండి



స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డీఎస్పీ

కనిగిరిరూరల్: పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల ఫైళ్లు, స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సూచనలు చేశారు. సీఐ ఎస్‌కే ఖాజావలి, ఎస్సై టీ శ్రీరాం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి

కనిగిరిరూరల్: వార్డుల్లో సమస్యల పరిష్కారంకు ప్రత్యేక దృష్టి పెడతామని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 12వ వార్డులోని బీసీ కాలనీ, కొండ కింద ఏరియాల్లో చైర్మన్ గఫార్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను చైర్మన్‌కు విన్నవించారు. వీధిలైట్లు, రోడ్లు, మురికి నీటి కాలువలు, తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు.

వినాయకునికి మాజీ మంత్రి సురేష్ పూజలు

పొన్నలూరు: మండలంలోని పైరెడ్డిపాలెంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. అనంతరం యువకులు ఊరేగింపుగా నిమజ్జనానికి తరలివెళ్లారు. మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, సర్పంచ్ కర్నా సావిత్రి, కర్నా మస్తాన్‌రెడ్డి, దుద్దుగుంట శ్రీరాములరెడ్డి, సన్నపురెడ్డి మాలకొండారెడ్డి, తేళ్ల చలపతిరెడ్డి, కదిరి రవి, దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.



పైరెడ్డిపాలెంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఆదిమూలపు సురేష్

పొగాకు కనిష్ఠ ధర రూ. 125

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో పొగాకు కనిష్ఠ ధర రూ.125 పలికిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని చవటపాలెం, దాదా నాయుడుపాలెం, రామాయపాలెం ,కొండపి, దాసిరెడ్డిపాలెం, పోలిరెడ్డిపాలెం, వర్ధినేనివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 704 బేళ్లను వేలానికి తీసుకురాగా 563 బేళ్లను కొనుగోలు చేసి 141 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.306, సరాసరి ధర రూ.205.24గా నమోదైంది. వేలంలో 21 కంపెనీలు పాల్గొన్నాయి.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో మంగళవారం జరిగిన వేలంలో గరిష్ఠ ధర రూ.305 పలికింది. ఆలకూరపాడు, అనంతవరం, జయవరం, పాలేటిపాడు, రావివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 875 బేళ్లను తీసుకురాగా 779 బేళ్లను కొనుగోలు చేసి 96 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.305 పలకగా, కనిష్ఠ ధర రూ.125 పలికింది. సరాసరి ధర రూ.220.10గా నమోదైంది. వేలంలో 40 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించండి

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలను ఇన్‌చార్జి డీపీఓ మంగళవారం ఎం వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ యజమానులకు తడిచెత్త, పొడిచెత్త సేకరణపై అవగాహన కల్పించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. స్వమిత్ర కార్యక్రమంలో గృహ యజమానులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భూమి కొలతలు సక్రమంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటిపన్ను నూరు శాతం వసూలు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ ఎంపీడీఓ రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



గృహ యజమానులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీపీఓ వెంకటేశ్వరరావు